నమస్తే తెలంగాణ
జోగులాంబ గద్వాల వనపర్తి
10 | మహబూబ్‌నగర్, సోమవారం 9 డిసెంబర్ 2024 | JOGULAMBA GADWAL WANAPARTHY

ఎర్రవల్లిలో ఆదివారం తన నివాసంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎల్పీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్‌ను ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు.

నీటి గుంతలోపడి ఇద్దరు బాలికలు మృతి

మహ్మదా బాద్/హన్వాడ, డిసెంబర్ 8 : నీటి గుంతలో పడి ఇద్దరు బాలికలు మృతి చెందిన ఘట న మహబూబ్‌నగర్ జిల్లాలో వేర్వేరు చోట్ల చేసుకు న్నాయి. గండీడ్ మండలం రుసుంపల్లి గ్రామానికి చెందిన కోస్గి వెంక టయ్య కూతురు హన్షిక(5) స్థానిక అంగ న్‌వాడీ కేంద్రంలో చదువుతున్నది. ఆదివారం సెలవు కావడంతో పొలం వద్ద ఆడుకుం టుఉడగా ప్రమాదవ శాత్తు హన్షిక బోరు పక్కన ఉన్న నీటి గుంతలో పడింది. బాలిక అన్న హర్షవర్ధన్ ఏ డ్చుకుంటూ తల్లిదండ్రుల వద్దకు పరుగులు తీశాడు. తల్లిదండ్రులు వచ్చి చూ సే సరికి బాలిక అప్పటికే మృతి చెందినట్లు గుర్తిం చాలు.

సల్లోనిపల్లిలో..

హన్వాడ మండలంలోని సల్లోనిపల్లికి చెందిన కేశవులు కూతురు వైష్ణవి(7) తన పొలం దగ్గర ఆడుకుంటూ ప్రమాదశాత్తు కాలు జారి నీటి నిల్వ కోసం తీ సిన గుంతలో పడింది. వెంటనే తల్లి గుంతలోకి దిగి వెతికి బయటకు తీయగా బాలిక అప్పటికే మృతి చెందింది. కండ్ల ముందే చిన్నారి మృతి చెందడంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపో యాలు.

- ఏ శాఖలో చూసినా ఏమున్నది గర్వకారణం
- ఎటుచూసినా అంతా అవినీతిమయం..
- పాలనను గాడిలో పెట్టాలని కోరుతున్న గద్వాల ప్రజా నీకం

గద్వాల, డిసెంబర్ 8 : జోగు శాబ గద్వాల జిల్లాలో పాలన గతి తప్పింది.. ప్రజలను రక్షించాల్సిన పాలకులు, అధికారులు ఒక్కటయ్యారు.. అందినకాడికి దోచుకుతిం టున్నారు.. ఇక్కడ పేరుకే జిల్లా అధికారులు, కానీ ఏ శాఖలో కూడా పాలనపై పట్టు లేదని తెలుస్తున్నది.. వారికి పాలనపై కంటే పైసల పైనే మక్కువ ఎక్కువ ఉన్నట్లు అర్థమ వుతున్నది. ఏది అనుకుంటే అది నిమిషాల్లో జరి గిపోతుంది.. కాగా, సామాన్యుడికి ఏ శాఖలోనైనా సాయం అందని ద్రాక్షగా మిగిలిపో యింది. న్యాయం చేయాలంటూ సమస్యలపై వచ్చిన బాధితులు జిల్లా కార్యాల యాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా పరి ష్కారం కావడం లేదు.. అదే పైర హీరులకు పైసలిస్తే పది నిమిషాల్లో పనిచేసి పెడుతున్నారు.. ఒకప్పుడు విద్వద్గద్వాలగా పేరు పొందగా.. ప్రస్తుతం పాలనలో గతి తప్పి అవినీతి గద్వాలగా మారిపో యింది.. ఏ శాఖలో చూసినా ఏమున్నది గర్వకారణం, అంతా అవినీతిమయం అన్న చందగా పాలన కొన సాగుతున్నది.. ఇది ఇలాగే కొనసాగితే ఇటు పాలకులు, అటు అధికారులు ప్రజల ఆగ్ర హానికి గురైనా ఆశ్చర్య పోకాల్సిన అవసరం లేదు.. గతి తప్పిన గద్వాల పాలనపై జిల్లా బాస్‌లు ప్రత్యేక దృష్టి పెడితే తప్పా పాలన గాడిలో పడే అవకాశం లేదు.

కోర్టు రికార్డులు తారుమారు చేసి రూ.3.08కోట్లు స్వాహా..

వాస్తవంగా ఎవరైనా తప్పులు చేస్తే కోర్టు శిక్షిస్తుందనేది ప్రజల నమ్మకం. అయితే న్యాయం చేసే వారే తప్పు చేస్తే ఎవరు శిక్షిస్తారనేది ప్రశ్నగానే మిగులుతున్నది. అధికారం చేతిలో ఉందని ప్రజాధనాన్ని పంచుకుతిన్నారు. ఈ విషయం అధికారులకు తెలిసినా ఏమీ పట్టనట్లు వ్యవ హరిస్తున్నారు. కోర్టు రికార్డులు తారుమారు చేసి రూ.3.08 కోట్లు కాజేశారు. ఈ ఘటన గద్వాల ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో చోటుచేసుకున్నది. కోర్టులో సీనియర్ సూపరిం టెండెం ట్ హోదా విధులు నిర్వర్తిస్తున్న సత్యనారాయణ భూపరిహారానికి సంబం ధించిన సొమ్ము కోర్టు రికార్డుల (లెడ్జర్ 37, 38, 39)ను తారుమారు చేసి వివిధ తేదీల్లో 2016-2021 మధ్య రూ.3,08,33,160ను అక్రమ మార్గంలో స్వాహా చేశారు. ఇలా డబ్బులు కొట్టేసే క్రమంలో కొంత డబ్బులను భార్య పేరట రికార్డులు సృష్టించి చెక్కులను తయారు చేసి డబ్బులు కాజేశారు.



పైసలిస్తేనే ఫైలు ముందుకు..

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గద్వాల రెవెన్యూ శాఖలో పైసలిస్తే ఫైల్ చక చక కదిలి పోతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో గద్వాల రెవెన్యూ అధికారిగా పనిచేసిన వ్యక్తి ఎన్నికల సమయంలో వివిధ విభాగాలకు చెందిన వారికి బిల్లులు చెల్లించకుండా సుమారు రూ.30ల క్షు మేర కాజేసినట్లు ప్రచారం జరుగుతున్నది. ఎన్నికల డబ్బులకు ఆడిట్ లేకపోవడంతో కలెక్ట రేట్‌లోని ఓ ఉద్యోగితో కలిసి ఈ వ్యవహారం చక్కబెట్టినట్లు తెలిసింది. గద్వాల ఆర్డీవో కార్యాలయంలో ఓఆర్సీల దందా కొనసాగుతుంద నే బహిరంగ రహస్యం. డిమాండ్‌ను బట్టి రూ.10వేల నుంచి లక్ష వరకు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు బలంగా విని పిస్తున్నాయి. నాలుగు నెలల కాలంలో 800 ఎకరాలకు సంబంధించి 300కు పైగా ఓఆర్సీలు ఇచ్చారంటే ఇక్కడ దందా ఎలా కొనసాగుతుందో చెప్పవచ్చు. ఉదా హర ణకు గద్వాల శివారు సర్వే నెంబర్ 879లో ఉన్న భూమిపై కోర్టు కేసు ఉంది. అయితే దీనిని ఇక్కడి రెవెన్యూ శాఖలో పనిచేసే అధికారి నాలా కన్వర్షన్ చేసి అనుమతులు ఇచ్చారని బాధితులు ఆరోపిస్తున్నారు. కోర్టులో ఉన్న భూమికి నాలా కన్వర్షన్ ఎలా చేశారని అడిగితే సమాధానం చెప్పకుండా దాట వేస్తున్నారు. ఇటిక్యాల మండలం పెద్దదిన్నె లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి 541 ఎకరాల భూమి ఉండగా కొంత భాగానికి ఓఆర్‌సీ ఇచ్చారు. అలాగే నెట్టెంపాడ్ ప్రాజెక్టు కింద చిన్నోనిపల్లి ముంపు గ్రామం కాగా దాని పరిధిలో ఉన్న సుమారు 244ఎకరాల ప్రభుత్వ భూమిపై పరిహారం కాజేసేం దుకు ఇక్కడి పాలకులు ప్రయ త్నిస్తున్నారని గ్రామస్తులతోపాటు బీఆర్ఎస్ నేతలు ఆరోపణలు చేస్తున్నారు. ఈ భూ వ్యవ హారాలు చక్కబెట్టేం దుకు ఇక్కడి పాలకులు తమకు అనుకూల మైనా ఓ అధికారికి ఇక్కడ పోస్టింగ్ ఇప్పించుకున్నట్లు బయట ప్రచారం జరగుతున్నది. ఫేక్ వీలునామాతో 11ఎకరాల 20గుంటలు ఇక్కడి రెవెన్యూ అధికారులు ఇతరుల పేర్లపై బద లాయిం చారు. గద్వాల మండల శివారులో సర్వే నెంబర్ 895.900లో 11 ఎకరాల 20 గుంటల పొలం ఉన్నది. ఈ సర్వే నెంబర్‌గుండా రింగ్‌రోడ్డు పోయింది. కొన్నేండ్ల నుంచి ఈ సర్వే నెంబర్లు నన్నె సాబ్, మహ్మద్, సుభాన్ కబ్జాలో ఉన్నారు. ప్రస్తుతం దానిని వారు సాగు చేస్తున్నారు. ఫేక్ వీలునామా సృష్టించి మొత్తం పొలాన్ని కాజేశారని బాధితులు ఆరోపిస్తున్నారు. దీనికి సంబం ధించి సివిల్ కోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నప్పటికీ ఏకపక్షంగా ఆ గస్టులో ఇతరులకు ఈ భూమిని బద లాయిం చారు.

యువతులకు రక్షణేదీ..?

జిల్లాలో యువత మత్తుకు బానిసై పెడ దారి పడుతున్నారు. కేటీదొడ్డి మండలంలో ముగ్గురు యువకుల వేధిం పులు తాళలేక ఓ యువతి ఆత్మహత్య చేసుకున్నది. ఆ ఘటనలు మరువకముందే మల్దకల్ మండలం బిజ్వారం గ్రామానికి చెందిన మైనర్ బాలిక తనపై దొంగతనం కేసు మోపారని అవమానానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషయం ఇటు పాలకులకు, వారికి రక్షణ కల్పించే వారికి తెలుసు అయినా మైనర్ బాలిక మరణానికి రూ. 13.50 లక్షలు వెల కట్టారు. తప్పు చేసిన వారు దర్జాగా బయట తిరుగుతున్నాడు. కూతురు చనిపో యిందన్నా బాధలో బాలిక తల్లిదండ్రులు మాత్రం మనో వేదనతో కొట్టు మిట్టా డుతున్నారు. అదేవి ధంగా ఆబ్కారి శాఖ మత్తులో మునిగితేలుతుండగా, సివిల్ సప్లయ్‌శాఖలో మిల్లర్ల పెత్తనం సాగుతున్నది. ప్రభుత్వం నుంచి ధాన్యం తీసు కొని మర ఆడించి ఇవ్వాల్సిన మిల్లర్లు ఇచ్చిన టైంకి మర ఆడించి ఇవ్వకున్నా వారికి అధికారులు వత్తాసు పలుకుతున్నారు. ప్రభుత్వం కేటా యిం చిన వడ్లను బ్లాక్ మార్కెట్‌కు తరలించి, రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి ప్రభుత్వానికి ఇస్తున్నారనే ఆరోప ణలు ఉన్నా వారికి ఇవేవి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. డీపీవో కార్యాలయంలో ఫైళ్లు తగలబడ్డ కేసు ఇప్పటికీ ఓ కొలిక్కి రాలేదు. అందులో పనిచేసే ఓ ఆధికారి ఆడిందే ఆట పాడిందే పాటగా కొన సాగుతున్నది. భూ సేకరణ విభాగంలో ఇదే తంతు కొనసాగుతుంది. ఇలా గద్వాలలో గతి తప్పిన పాలనను సరి ద్దాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుకుం టున్నారు.

నిరుద్యోగులకు టోకరా..

ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాల పేరుతో నిరు ద్యోగులను బురిడీ కొట్టిస్తున్నా.. ఇటు సంబం ధిత శాఖ అధికారులు కానీ.. చట్టాన్ని రక్షించాల్సిన వారు గానీ ఏ విధమైన చర్యలు తీసుకోవడం లేదు. దీంతో నిరుద్యోగులను కొంతమంది ఉద్యోగాల పేరిట వలలో వేసుకుంటున్నారు. రెండు నెలల కిందట కలెక్టరేట్‌లో డేటా ఆప డేటర్ పోస్టులు ఇప్పిస్తానని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిన ఘటన మరువకముందే తాజాగా మరో వ్యక్తి ఆరోగ్యశాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ నిరు ద్యోగులను నిలు వుగా ముంచారు. అయినా అతడిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసు కోలేదు. జిల్లా ఆరోగ్యశాఖలో గద్వాల మండలానికి చెందిన వ్యక్తి ఆ శాఖలో కారు డ్రైవర్‌గా విధులు నిర్వర్తించాడు. పల్లె దవా ఖాన విభాగంలో సూపర్‌వైజర్ పోస్టులకు త్వరలో కాంట్రాక్ట్ పద్ధతిన అర్హులను ఎంపిక చేస్తారని, తనకు అధికారులతో ఏర్పడిన పరి చయాలతో ఉద్యోగాలిప్పిస్తానని చెప్పి కొందరితో డబ్బులు తీసుకున్నాడు. ఎంతకీ ఉద్యోగాలు ఇప్పించకపోవడంతో అతడిపై పోలీస్‌స్టే షన్‌లో ఫిర్యాదు చేశారు.

గతి తప్పిన పాలన

- అధికారుల తీరుతో విసిగి వేసారుతున్న జనం
- పాలనపై కన్నా.. పైసలపైనే మమకారం

గద్వాల-అయిజ రహదారిపై నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నేత విజయ్‌కుమార్

రోడ్లను ఆధునీకరించాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కుర్వ విజయ్‌కుమార్
- గద్వాల-అయిజ రహదారిపై నాయకుల నిరసన

గద్వాల, డిసెంబర్ 8 : నియోజకవర్గంలోని ఆర్‌అండ్‌బీ, పంచాయ తీరాజ్ శాఖల రోడ్లు ధ్వంసమై గుంతలమయంగా మారాయని, ప్రభుత్వం వెంటనే ఆధునీకరించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కుర్వ విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం పట్ట ణంలోని గద్వాల- అయిజ ప్రధాన రహదారిపై రాష్ట్ర నేత నాగర్ దొడ్డి వెంకట్రా ములు, బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు కుర్వ పల్లయ్యతో కలిసి విజయ్‌కుమార్ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ నియో జకవర్గ అభివృద్ధి పేరిట పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి రోడ్ల అభివృద్ధిని గాలికొదిలేశారన్నారు. సొంత అవసరాలు, కాంట్రాక్టులు, పాత బిల్లులు, క్రషర్‌కు ఇచ్చిన నోటీసులు ఉపసంహరించుకోవ డాన్ని పక్కకు పెట్టి గద్వాల అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. గుంతల మయ మైన రోడ్లపై వెళ్తూ ఎంతో మంది క్షతగాత్రులు కావడంతోపాటు ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ మారి ఆరు నెలలు గడిచినా ఒక్క రూపాయి కూడా తీసుకురా లేదన్నారు. ప్రజలతో కలిసి సమస్యలపై బీఆర్ఎస్ పోరాడుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఏడాది పాలనలో ఉమ్మడి జిల్లాలో ఒక్క ప్రాజెక్టు కూడా నిధులు కేటా యిం చలేదన్నారు. ఉమ్మడి జిల్లాపై ప్రేమ ఉంటే నిధులు కేటా యిచి చిత్తశుద్ధిని నిరూపిం చకోవాలన్నారు. కార్యక్రమంలో మక్బూల్, బీచుపల్లి, రవి, రాము, నర్సింహ, తిమ్మప్ప, మల్దకల్, గోవిందు, తిరుమలేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

గోప్లాపురంలో కాలిబిందెలతో నిరసన వ్యక్తం చేస్తున్న కాలనీవాసులు

తాగునీటి ఎద్దడి తీర్చరూ..

- గోప్లా పురం 4,5 వార్డుల్లో పది రోజులుగా నిలి చిన నీటి సరఫరా
- కాలి బిందెలతో నిరసన చేపట్టిన కాల నీవాసులు

పెంట్లవెల్లి, డిసెంబర్ 8 : తాగునీటి ఎద్దడిని తీర్చాలని కోరుతూ మండలంలోని గోప్లా పురంలో ఆదివారం గ్రామస్తులు కాలి బిందెలతో నిరసన చేప ట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు శివమ్మ, ఈశ్వరయ్య, రమ ణయ్య, నారమ్మ, సవారయ్య మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు సాగు నీటితోపాటు తాగు నీటికి ఢోకా లేకుండా ఉండేదని, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ నల్లాల ద్వారా తాగు నీటిని సర ఫరా చేసేవారని గుర్తు చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే పలుమార్లు తాగు నీటి కోసం ఇబ్బం దులు పడాల్సిన వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా 4, 5వ వార్డుల్లో పది రోజులుగా తాగు నీటిని సరఫరా చేయడం లేదని వాపో యాలు. సమస్యను పరిష్కరిం చాలని పలుమార్లు పంచాయతీ కార్యదర్శి సువర్ణలతతో మొర పెట్టుకున్నా.. స్పందిం చడం లేదని ఆరో పించారు. చేసేది లేక వ్యవ సాయ బోర్ల వద్ద రోజూ తాగు నీటిని తెచ్చుకొనే పరిస్థితి ఏర్పడిందని వాపో యారు. ఈ విషయంపై ఎంపీడీవో దేవేందర్‌ను వివరణ కోరేం దుకు ప్రయ త్నిం చా ఆయన ఫోన్‌లో అందుబా టులోకి రాలేదు.

రైతులను నట్టేట ముంచిన ప్రభుత్వం

- ప్రతి రైతుకూ రూ.2ల క్షు రుణమాఫీ చేయాలి
- మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- కిష్టంపల్లిలో ధాన్యం కొను గోలు కేంద్రం పరి శీలన

ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

హన్వాడ, డిసెంబర్ 8 : రైతులకు రూ.2ల క్షు వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి ఏడాది కావస్తున్నా పూర్తి స్థాయిలో మాఫీ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని కిష్టంపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొను గోలు కేంద్రాన్ని పరిశీలిం చాలు. రూ.2ల క్షు వరకు రుణమాఫీ చేశారా..? రెండు పంటల రైతు భరోసా డబ్బులు వేశారా..? వడ్లు అమ్మిన రైతులకు రూ.500 బోనస్ ఇచ్చారా? అని ఆరా తీయగా వారు ఇంతవరకు ఏదీ ఇవ్వ లేదని రైతులు తెలిపారు. అనంతరం మాజీ మంత్రి మాట్లాడుతూ మంత్రిగా ఉన్నప్పుడు గొండ్యాల, వేపూర్, మునిమోక్షం, రామన్నపల్లి వాగుపై నాలుగు చెక్‌డ్యాంలు మంజూరు చేస్తే నేటికీ పనులు ప్రారంభిం చలేదన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉంటే పాల మూలు-రంగా డ్డే ఎత్తిపోతల పూర్తి చేసి మండలంలోని చెరు వులు నింపి మూడు పంటలు పండేవన్నారు. అధికారం కోసం కాంగ్రెస్ సాధ్యం కాని హామీలిచ్చి నేటికీ ఒక్క హామీ అమలు చేయడం లేదని ఆరోపిం చాలు. రుణాలను వెంటనే మాఫీ చేయాలని, రైతు భరోసా డబ్బులు ఖాతాల్లో జమచే యాలని డిమాండ్ చేశారు. అనంతరం దళితబంధు కింద లబ్ధిదారులకు మంజూ డ్డై జేసీబీ, ట్రాక్టర్‌ను పరి శీలించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ వెంకటయ్య, మండలా ధ్యక్షుడు కరు ణాకర్ గౌడ్, మాజీ ఎంపీపీ బాలరాజు, నాయకులు లక్ష్మయ్య, చెన్నయ్య, నరేందర్, శ్రీనివాసులు, అనంతరెడ్డి, జంబులయ్య, భీమయ్య, తేజ, ఖాజా గౌడ్ మాధవులు ఉన్నారు.

ఆన్‌లైన్ యాప్‌లతో రూ.లక్షల్లో మోసం

- నిందితులను రిమాండ్ చేసిన పోలీసులు
- ఎవరికీ గుర్తింపు కార్డులు ఇవ్వొద్దు : మహబూ బ్‌నగర్ ఎస్పీ జానకి

జడ్చర్ల, డిసెంబర్ 8 : గుర్తు తెలియని వ్యక్తులు ఆన్‌లైన్‌లో ఇచ్చిన లింకును ఓపెన్ చేయడం ద్వారా ఓ వ్యక్తి రూ. 36 లక్షలు నష్ట పోయిన ఉదంతం జడ్చర్ల పట్టణంలో వెలుగు చూసింది. ఆదివారం జడ్చర్లలో ఎస్పీ జానకి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిం చాలు. బాదేపల్లి బాబీ స్ట్రీట్‌కు చెందిన జవహర్ సునీల్‌కు ఓ గుర్తు తెలియని వ్యక్తి ఆన్‌లైన్ యాప్ ద్వారా పంపిన ఓ లింక్‌ను సునీల్ ఓపెన్ చేశాడు. దీంతో వివిధ టాస్కుల ద్వారా సునీల్ ఖాతాలోని రూ.36,20,180 మాయమయ్యాయి. దీంతో కంగుతిన్న సునీల్ గత ఏప్రిల్ 11న పోలీసులను ఆశ్రయిం చాలు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులతో కలిసి దర్యాప్తు ప్రారంభిం చాలు. సిద్దిపేటకు చెందిన మహ్మద్ సమియొద్దీన్, మహ్మద్ అబ్దుల్ పహాద్ వరుసకు అన్నదమ్ములు. మహ్మద్ సమియొద్దీన్ హైదరా బాద్ కోటిలో టీ కేఫ్ నడుపుతూ మరోవైపు సైబర్ నేరగాళ్లతో లావాదేవీలు చేస్తూ ఉంటాడు. సమియొద్దీన్ సహకారంతో సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలకు లోన్‌యాప్స్, గూగుల్ రివ్యూస్, ఇన్వెస్ట్‌మెంట్, వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాం వంటి యాప్‌ల ద్వారా లింకులు పంపుతూ బ్యాంకు ఖాతాల్లోంచి డబ్బులు లూటీ చేసేవారు. ఆ డబ్బును తమకు అనుకూలమైన ఖాతాల్లో వేస్తే సమియొద్దీన్ ద్రా చేసి క్రిప్టో కరెన్సీ రూపంలో సైబర్ నేరగాళ్లకు పంపించేవాడు. ఇందుకుగానూ సైబర్ నేరగాళ్లు సమియొద్దీన్‌కు కమిషన్ ఇచ్చేవారు. సమియొద్దీన్, అబ్దుల్ పహాద్‌చేస్తున్న ఈ ఆన్‌లైన్ వ్యవహారంలో సమియొద్దీన్‌కు బ్యాంక్ అకౌంట్లు ఇచ్చే క్రమంలో సిద్దిపేటకు చెందిన బందన్ బ్యాంకు ఉద్యోగి వల్లోజు శిరీష్‌కుమార్‌తో తాము చేస్తున్న ఆన్‌లైన్ మోసాల్లో లాభాలను చెప్పి ఆయనకు ఆశ పుట్టించి తమకు సహకరించేలా మార్చుకున్నారు. ఇతరుల బ్యాంకు అకౌంట్లు ఇచ్చే క్రమంలో వల్లోజు శిరీష్‌కుమార్ తనకు పరిచయం ఉన్న సయ్యద్ ముస్తఫా రాజాఖాద్రీని తమ నేరాల్లో భాగస్వామిని చేశారు. అమాయకుల ఖాతాల్లోంచి కాజేసిన సొమ్మును ముస్తఫా రాజా ఖాద్రి ఖాతాలో జమచే శారు. సయ్యద్ ముస్తఫా రాజా ఖాద్రి ఖాతాలో జమచే శిన రూ.9లక్షల2 వేలు నిందితులు డ్రా చేసి నలుగురూ తమ కమీషన్లు పంచుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసుల విచారణలో అన్ని విషయాలు తేలడంతో నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల్లో ఏ1 అయిన మహ్మద్ సమియొద్దీన్ పరారీలో ఉండగా, మిగిలిన ముగ్గురు నిందితులు మహ్మద్ అబ్దుల్ పహాద్, సయ్యద్ ముస్తఫా రాజా ఖాద్రి, బ్యాంకు ఉద్యోగి వల్లోజు శిరీష్‌కుమార్‌ను ఆదివారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలు ఆన్‌లైన్ మోసాల పైఅప్రమత్తంగా ఉండాలని సూచిం చాలు. తమ గుర్తింపు కార్డులను ఎవరికీ ఇవ్వరాదని, అలా చేయడం వల్ల బ్యాంకు ఖాతాలు తెరిచి మోసాలకు పాల్పడే అవకాశం ఉందని, అందుకే జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రజలకు సైబర్‌క్రైంలపై అవగాహన కల్పిస్తున్నామని అయినా ఇంకా చాలామంది మోసపోతున్నారన్నారు. సైబర్‌క్రైంలకు పాల్పడే వారికి బ్యాంకు మేనేజర్లు సహకరిస్తే వారిపై కూడా చర్యలు తీసు కోవడం జరుగుతుందని హెచ్చరించారు. సమా వేశంలో మహబూ బ్‌నగర్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, డీఎస్పీ సుదర్శన్‌రెడ్డి, సైబర్‌క్రైం అధికారి గోపాల్, జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జునగౌడ్, పట్టణ ఎస్సై శివానందం గౌడ్‌తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం జలశయంలో పంప్‌మోడ్ పద్ధతిలో నీటి తరలింపు

జలవిద్యుత్ కేంద్రం ఎగ్జిట్ టన్నెల్

దోమలపెంట, డిసెంబర్ 8 : అమ్రాబాద్ మండలం దోమలపెంట, ఈగల పెంట టీజీ జెన్‌కో శ్రీశైలం ఎడమ గట్టు భూగర్భ జలవి ద్యుత్ కేంద్రం నుంచి జలా శయంలోకి పంప్‌మోడ్ పద్ధతిలో నీటిని తరలిస్తున్నారు. వారం రోజులుగా ఎడమ గట్టు భూగర్భ జలవిద్యుత్ కేంద్రం ఎగ్జిట్ టన్నెల్ నుంచి 1, 2 యూనిట్ల ద్వారా పంప్‌మోడ్ పద్ధతిలో నీటిని మోటర్ల ద్వారా జలా శయంలోకి ఎత్తి పోయడం జరుగుతుంది. లోడ్ డిస్పాచ్ సెంటర్ ఆదేశాల మేరకు విద్యుత్, ఆఫ్ పీక్ పిరియ డ్లో పంపింగ్ చేయడం, పీక్ లోడ్ పీరియడ్‌లో విద్యుత్ ఉత్పత్తి కూడా చేయడం జరుగుతుంది. పంపింగ్ చేసే సమయంలో ఒక్కో యూనిట్‌కు గంటకు 0.176 మిలియన్ల యూనిట్ల విద్యుత్ ఖర్చు అవుతుందని, ఒక్కో యూనిట్ ద్వారా పంప్‌మోడ్ పద్ధతిలో గంటకు 270 క్యూసెక్కులను మోటర్ల ద్వారా జలా శయంలోకి ఎత్తి పోస్తారు. రోజుకు 13 గంటల పాటు 2 యూనిట్ల ద్వారా జలా శయంలోకి పంప్‌మోడ్ పద్ధతిలో నీటిని పంపింగ్ చేయడం వల్ల 4.576 మిలియన్ల యూనిట్ల విద్యుత్ ఖర్చు కాగా 7,020 క్యూసెక్కుల నీటిని జలా శయంలోకి ఎత్తి పోస్తున్నారు. నాగర్జునసాగర్ జలాశయంలో నీటిమట్టం 540 అడుగులపైన ఉంటేనే పంపింగ్ చేయ డానికి అవకాశం ఉంటుందని, ప్రస్తుత నీటిమట్టం 584.90 అడుగుల ఉన్నందువలన శ్రీశైలం ఎడమగట్టు భూగర్భ జలవిద్యుత్ కేంద్రం 2 యూనిట్ల ద్వారా పంప్‌మోడ్ పద్ధతిలో నీటిని మోటర్ల ద్వారా జలాశయంలోకి ఎత్తి పోయనున్నట్లు జెన్‌కో అధికారులు తెలిపారు.

లోడ్ డిస్పాచ్ సెంటర్ ఆదేశాల ప్రకారం శ్రీశైలం ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో 2 యూనిట్ల ద్వారా పంపింగ్ ప్రక్రియ కొన సాగుతుందని చీఫ్ ఇంజినీర్ రామసు బ్బారెడ్డి తెలిపారు. దీని ద్వారా ఆఫ్ పీక్ పిరియడ్‌లో నీటిని శ్రీశైలం జలా శయంలోకి పంప్ చేస్తారు. దీనివల్ల సాగు, తాగునీటి అవసరాలు తీరడమే కాకుండా పీక్ లోడ్ పిరియడ్‌లో విద్యుదుత్పత్తి కూడా చేయ డానికి అవకాశం ఉంటుంది. శ్రీశైలం ఎడమ గట్టు భూగర్భ జలవిద్యుత్ కేంద్రం రాష్ట్రానికే తలమానికమని చెప్పారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేయాల్సిందే!

- హోంగార్డులకు అధికారుల ఆదేశం
- అయిష్టంగానే సంబురాలు

గద్వాల అర్బన్, డిసెంబర్ 8 : ప్రభుత్వం హోంగార్డులకు వేతన విషయంలో రూ.79 ఇవ్వడంపై విమర్శలు వినబ డుతున్నాయి. గత ప్రభుత్వం రూ.921 చెల్లిస్తే.. ఈ ప్రభుత్వం కేవలం రూ.79 అదనంగా పెంచింది. అంతకుమించి ఇంకా ఏమీ చేయ లేదని హోంగార్డులు పెదవి విరుస్తున్నారు. అయితే, వేతనం పెంచినందుకు జిల్లాలోని హోంగార్డులు సీఎం చిత్రప టానికి క్షీరాభిషేకం చేయాలని పోలీస్ ఉన్నతాధికారులు ఆదేశిం చాలు సమాచారం. ఈ క్రమంలో తమకు లబ్ధి పొందే విధంగా ఏమీ చేయలేదు? క్షీరాభిషేకం ఎందుకు చేయాలని కొందరు హోంగార్డులు ఆలోచన పడ్డారు. ఈ తరుణంలో ఓ పోలీస్ అధికారి ఫోన్ చేసి మేము చెబుతున్నాం కదా.. మీరు ఇంకా క్షీరాభిషేకం ఎందుకు చేయ లేని హోంగార్డులను బెదిరిం చాలు తెలిసింది. అధికారులు ఒత్తిడి చేయడంతో అయిష్టంగానే క్షీరాభిషేకం చేశారు. అయితే, ఎన్నికల సమయంలో హోంగార్డులను రెగ్యులర్ చేస్తామని కాంగ్రెస్ నేతలు హామీ ఇచ్చారని.. ఇప్పుడు ఆ ఊసే ఎత్తకపోవడంతో లోలోపల మదనపడుతున్నారు. తమకు లబ్ధి కలిగేలా ప్రభుత్వం చొరవ చూపితే తామే క్షీరాభిషేకం చేస్తామని.. ఇలా అధికారులతో ఒత్తిడి చేయించడం ఏమిటని పెదవి విరుస్తున్నారట. హోంగార్డుల ఇన్‌చార్జి ఆర్ఐ వెంక టేశ్ వివరణ కోరగా.. క్షీరాభిషేకం చేయాలని ఎవరూ ఒత్తిడి చేయలేదని, వారి ఇష్ట పూర్వకంగానే చేశారన్నారు. ఆ సందర్భంలో తాను జిల్లాలో లేనని, ఏమీ తెలియదని సమాధానమిచ్చారు.

మరోసారి గండి

- కేఎల్ఐ డీ-82 కాల్వకు గండి
- వృథాగా పారుతున్న సాగునీరు

వెల్దండ, డిసెంబర్ 8 : అధికారుల అలసత్యమో లేక నిర్లక్ష్య వైఖరి కారణమో తెలియదు కానీ కేఎల్ఐ డీ-82 కాల్వకు మాత్రం గండ్లు పడడం ఆగడం లేదు. మండలంలోని గుండాల -వెల్దండ గ్రామ సమీపంలో లచ్చపురం చెరువు వద్ద కేఎల్ఐ డీ-82 కాల్వకు మళ్లీ గండి పడింది. ఆదివారం తెల్లవారుజామున కాల్వ తెగడంతో సాగునీరు వృథాగా పారుతున్నది. అయితే వానకాలం నుంచి 11 సార్లు